తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## నలుగురు విఆర్‌ఓలపై సస్పెన్షన్ వేటు

చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త: జిల్లాలో నలుగురు విఆర్‌ఓలపై కలెక్టర్ సుమిత్‌కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు. పలు ఫిర్యా దులు రావడంతో వీటిపై క్షేత్ర స్థాయిలో విచారించిన కలెక్టర్ సుమిత్ కుమార్ వాస్తవమని నిర్ధారించి నలుగురు విఆర్‌ఓలను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి విఆర్‌ఓ, ఎస్‌ఆర్ పురం మండలం నెలవాయి విఆర్‌ఓ, గంగవరం మండలం గండ్రాజులపల్లి విఆర్‌ఓ, నింద్రమండలం అగరం విఆర్‌ఓలపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు.

# "విశ్వావసు"కి స్వాగతం!

## -ఆలయంలో ఉగాది ఆస్థానం






తిరుమల, మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి: తెలుగునూతన సంవత్సరం "విశ్వావసునామ"ఉగాదికి స్వాగతం పలుకుతూ తిరుమలలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా ఆలయ అర్చకుల నిర్వహించనున్నారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వారికి ,విశ్వక్సే నుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. శ్రీవారి మూలవిరాట్టుకు ,ఉత్స వమూర్తులకు నూతన వస్త్రాలను ధరింప జేస్తారు. దేవలోకాన్ని తలపించేలా తిరుమలను టిటిడి అధికారులు అద్భుతంగా ఫల,పుష్ప అలంకరణలు, చక్కగా తీర్చిదిద్దారు.



శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని వివిధ రకాల, భక్తులకు కనువిందు చేసే పుష్పాలతో అలంకరణ చేశారు



# పేదరికం లేని సమాజమే సిఎం చంద్రబాబు ధ్యేయం

## - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

కుప్పం, మార్చి 29 ప్రభాతవార్త

పేదరికం లేని సమాజమే సిఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం కుప్పంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. కుప్పం బస్టాండులోని దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి నేతలు, కార్యకర్తలకు పంచారు. ఈసందర్భంగా నారా భువనమ్మ మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల పక్షపాతి అని ఆయన స్ఫూర్తితో పేదరికం లేని సమాజం కోసం సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికై 1983లో దివంగత ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. కేవలం తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలో తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని ఆయన అడుగు జాడల్లో సిఎం చంద్రబాబు పయనిస్తున్నారన్నారు.



## కాణిపాకంలో ఉగాది వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



కాణిపాకం, మార్చి 29 ప్రభాతవార్త: శ్రీవిశ్వావసు నామ నూతన సంవత్సర 'ఉగాది' వేడుకలను ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకసా ్వమి దేవస్థానంలో అత్యంత ఘనంగా నిర్వహించడానికి దేవస్థానం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఆలయంలో ప్రతి ఏటా ఉగాది వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ఉగాది వేడుకలను సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం ఆలయంలో నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాన ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. ప్రధాన ఆలయంలోని అలంకార మండపం,ఆన్వేటి మండపం, సుపథ మండపంలను వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరిస్తున్నారు. ఈవేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లును చేపడుతున్నారు. జనవరి ఒకటిన ఆంగ్ల నూతన సంవత్సరాదిని ఆర్భాటంగా నిర్వహించకుండా తెలుగువారి నూతన సంవత్సరం ఉగాదిని ఘనంగా నిర్వహించాలన్న దేవాదాయశాఖ అధికారుల ఉత్తర్వులు మేరకు ఆలయ ఈఓ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఉగాది సందర్భంగా ప్రధాన ఆలయంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయంలోని అలంకార మండపం వద్ద స్వామి, అమ్మవార్ల ఉత ్సవమూర్తులను వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన 9 గంటల నుండి 11 గంటల వరకు పండితులచే పంచాంగశ్రవణము, ఉగాదిపచ్చడి పంపిణీ నిర్వహించనున్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలపై పక్కాగా ఆడిట్

### - కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త: రెవెన్యూ సదస్సులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో అందిన అర్జీలపై క్షేత్ర స్థాయి ఆడిట్‌ను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ డిఆర్‌ఓ మోహన్‌కుమార్‌తో కలిసి కలెక్టరేట్‌లోని పరిపాలన విభాగంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, ఇతర సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను నాణ్యంగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో భాగంగా క్షేత్ర స్థాయిలో పరిష్కారంలో ఇచ్చిన ఎండార్స్‌మెంట్, పరిష్కారం చూపిన విధానం సంబంధిత అంశాలను పరిశీలించాలన్నారు. కేటాయించిన అధికారులకు 15 రోజులు పాటు వారి పరిధిలో రెవెన్యూసదస్సులు, పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీలు పరిష్కారంకు తీసుకున్న చర్యలపై ఆడిట్‌ను పకడ్బందీగా నిర్వహిచంఆలని నివేదికను

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

తిరుపతి కలెక్టర్, మార్చి 29 ప్రభాతవార్త : జిల్లాలోని ప్రజలందరికి విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఆర్వో నరసింహులు తదితరులు తెలిపారు.






## అరగొండ అపోలో ఆస్పత్రిచే 155 మంది ఉచిత వైద్యపరీక్షలు



**తవణంపల్లె, మార్చి 29 ప్రభాతవార్త:** మండలంలోని అరగొండ అపోలో ఆస్ప త్రిలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం ద్వారా 155 మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి జరరల్ మేనేజర్ డాక్టర్ వినోద్, అడ్మినిస్ట్రేటర్ చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో చెన్నైకు చెందిన ప్రముఖ యూరాలజిస్ట్ మరియు సర్జన్ డాక్టర్ శంకర్‌చే కిడ్నీలో రాళ్ళకు ఎండోస్కోపి ద్వారా ఆపరేషన్‌లు, కిడ్నీ క్యాన్సర్, కిడ్నీ వాపు, చిన్న పిల్లలలో ప్రోస్టేట్ క్యాన్సర్, యూరిన్ ఇన్‌ఫెక్షన్, మూత్రంలో రక్తం రావడం, మూత్రాశయానికి సంభందించిన అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు ఐదు మంది రోగులను శస్త్ర చికిత్సల నిమ్తిం ఎంపిక చేసినట్లు డాక్టర్ వినోద్ ఏఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎంపిక చేసిన ఐదు మందిచి ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి పీఆర్ఓ, కమ్మురుద్దీన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మాజీమంత్రి గల్లా అరుణచే మిషన్ 007 చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



**తవణంపల్లె, మార్చి 29 ప్రభాతవార్త:** పాకిస్థాన్, ఇండియా టెర్రరిస్ట్ నేపథ్యంలో జిల్లాకు చెందిన భరత్ చౌదరి దొడ్ల హీరోగా తెరకెక్కించిన చిత్రం పోస్టర్‌ను శనివారం మండలంలోని దిగువమాఘంలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి చేతుల మీదుగా ఆవిష్కరించి ట్రైలర్‌ను లాంచ్‌చేశారు. ఈసందర్బంగా గల్లా అరుణకుమారి మాట్లాడుతూ చాలా ప్రతిష్టాత్మకంగా చాలా హై క్వాలిటీతో దేశ భక్తి నేపథ్యంలో మొట్టమొదటి చిత్రంలో హీరో భరత చౌదరి దొడ్ల, డైరక్టర్ జమ్మలమడుగు మోహన్‌కాంతి మన జిల్లా వారు కావడం సంతోషించదగ్గ విషయమన్నారు. అలాగే చిత్ర బృందం కూడా ఎక్కువ మంది మన జిల్లా వాసులే వున్నారని ఆమె తెలిపారు. మంచి యాక్టింగ్‌తో పాటు హై క్వాలిటీతో నిర్మించిన ఈచిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించి విజయవంతం చేయాలని గల్లా అరుణ కుమారి కోరారు. ఈసందర్బంగా ఆమె ట్రైలర్‌ను లాంచ్ చేసి తిలకించారు. ఈకార్యక్రమంలో హీరో భరత్ చౌదరి దొడ్ల, రచయిత దర్శకుడు జమ్మలమడుగు మోహన్‌కాంత్, చిత్ర బృందంతో పాటు నిర్వహకులు సాయి దొడ్ల చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఎన్టీర్

-పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్



**తవణంపల్లె, మార్చి 29 ప్రభాతవార్త:** మాజీ సీఎం తెలుగుతేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ఎన్టీర్ ప్రవేశపెట్టి సంక్షేమ,అభివృద్ది పథకాలు పేదల జీవితాలను మలుపులు తిప్పాయని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా మండలంలోని అరగొండ కొత్త బస్టాండులో టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీర్ ఛిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. అలాగే పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీలు కోదండయ్య, వెంకటేశ్వర చౌదరి,క్లస్టర్ ఇన్‌చార్జి మోహన్‌నాయుడు, మండల నాయకులు అరగొండ రంజిత్‌కుమార్ రెడ్డి, షబ్బీర్,గోపీ యాదవ్, రఘుపతి, బాబు శరవణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాంక వద్ద విద్యుత్ స్టార్టర్, వైర్లు చోరీ

తవణంపల్లె, మార్చి 29 ప్రభాతవార్త:

మండలంలోని ఉప్పాంకకు చెందిన చిన్నికృష్ణ వ్యవసాయ బావి వద్ద అమర్చిన విద్యుత్ స్టార్టర్, విద్యుత్ తీగలను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి చోరీ చేసినట్లు బాధితుడు శనివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వ్యవసాయ బావి వద శుక్రవారం పొలాలకు నీరుపెట్టి చిన్నికృష్ణ ఇంటి వచ్చారు. ఈనేపథ్యంలో ఉదయం వెళ్ళి చూడగా విద్యుత్ స్టార్టర్, సుమారు 20 మీటర్లు విద్యుత్ వైర్లు చోరీ అయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 50 వేల రూపాయలు విలువగల సొత్తు చోరీ అయినట్లు బాధితులు తెలిపారు.

## ఉపాధి సమాజిక తనిఖీ సమావేశం

బంగారుపాళ్యం, మార్చి 29 ప్రభాతవార్త:

స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో శనివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 18వ విడత సమాజిక తనిఖీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డ్వామా పిడి రవికుమార్ హాజరయ్యారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. ఇందులో జాతీయ ఉపాధి హామీ, పంచాయతీరాజ్, స్కూల్ అసిస్టెంట్ పథకాల కింద 8.61 కోట్ల రూపాయలు వ్యయం చేసి వివిధ పనులు చేపట్టారు. ఈ పనులను సామాజిక తనిఖీ బృందం వారం రోజుల పాటు పరిశీలించి బహిరంగ సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. 8.61 కోట్ల రూపాయల పనుల్లో కేవలం 61 వేల రూపాయలు మాత్రమే రికవరీ చేస్తున్నట్లు తనిఖీ బృందం వెల్లడించింది. ఈ సమావేశంలో డివిఓ శివయ్య, ఎపిడి రవి, ఎంపిడిఓ శ్రీధర్, పిఆర్ ఎఇ కృష్ణ, ఎంపిఓ కిరణ్, ఎస్ఆర్‌పి తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు ఆకాంక్షించి తెలుగుదేశం ఆవిర్భావం

– ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్



**పాలసముద్రం, మార్చి 29 ప్రభాతవార్త:** ప్రజా శ్రేయస్సు, సంక్షేమం ఆకాంక్షించి దివంగత మాజీ సిఎం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ పేర్కొన్నారు. పాలసముద్రం మండలంలో శనివారం జరిగిన 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగయ్య కళాక్షేత్రంలో ఉగాది వేడుకలు

**చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:** నూతన తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకుని చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఆదివారం ఉగాది మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది ఉత్సవం ఉదయం 9 గంటల నుండి 12.30 గంటల వరకు జరుగనున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగా పంచాంగ శ్రవణము, కవి సమ్మేళనము, ప్రముఖ వ్యక్తులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంకు అందరు ఆహ్వానితులేనని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

రామచంద్రాపురం, మార్చి 29 ప్రభాతవార్త ః



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు 50 శాతం రాయితీలో వ్యవసాయ పరికరాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. రైతులకు భూసార పరీక్షలు నిర్వహించి దానికి అనుగుణంగా ఉచితంగా సూక్ష్మ పోషకాలను అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు, ఎంపీడీవో ఇందిరమ్మ, తహశీల్దార్ వెంకటరమణ,ఏవో స్రవంతి, టీడీపీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, రైతు అధ్యక్షులు సుబ్రమణ్యం యాదవ్, రాయలచెరువు నీటి సంఘాల అధ్యక్షులు అర్జున్ నాయుడు, ఉపాధ్యాయులు త్యాగరాజులు, నాయకులు కేశవులు నాయుడు, చినబాబు,జనార్ధన్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## సీకాం డిగ్రీ కళాశాలకు "నాక్" గుర్తింపు..

తిరుపతి విద్య మార్చి 29 ప్రభాతవార్త



స్థానిక అన్నమయ్య సర్కిల్ నందు గల సీకాంఢిగ్రీ కళాశాలకు నాక్ రేటింగ్ నందు బి++ గ్రేడ్ వచ్చినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ సి. సురేంద్రనాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత జనవరి 23,24వ తేదీలలో నాక్ పీర్ కమిటీ సభ్యులు కళాశాలను సందర్శించి కళాశాల నందు గల వసతులు,విద్య నాణ్యత ప్రమాణాలను పరిశీలించి సి జి పి ఏ 2.9 స్కోరుతో బి++ గ్రేడ్ ప్రకటించారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా నందు ఉన్న డిగ్రీ కళాశాలలో ఈ ఘనతను రెండోసారి సాధించిన మొదటి కళాశాల గా గుర్తింపు పొందడం మాకెంతో ఆనందంగా ఉందని ఈ ఘనత సాధించుటకు కృషి చేసిన విద్యర్థులను,అధ్యాపక,అధ్యాపకేతర బృందంనుకళాశాలడైరెక్టర్లుటి.ప్రణీత్ స్వరూప్,టి. తేజస్వరూప్,అధ్యక్షులుబి. జయలక్ష్మి అభినందించారు.

## సమస్యలు పరిష్కరించే అందుకే పౌర హక్కులు దినం



**సదం, మార్చి 29, ప్రభాతవార్త** సదుం మండలం యస్.యం. పల్లి లో శనివారం పౌరహక్కుల దినం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మల్లెల గిరి గ్రామానికి స్మశానవాటిక ఏర్పాటు మరియు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని అర్జీ ద్వారా తెలియజేసారు. వీటితో పాటు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు స్పందించి వీలైనంత త్వరగా సమస్యలు పరిస్కారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ కుమార్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి నరసింహ, వీ ఆర్ ఓ సురేష్ కుమార్, ఏఈ , చంద్రశేఖర్, వార్డెన్, బాషా, పి సీ లు, గిరి, విశ్వనాధం, బాస్ సంస్థ అధ్యక్షులు సీతపతి , యస్ యం పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**సదం, మార్చి 29, ప్రభాత వార** సదుం లో తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవంను శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బస్టాండ్ లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు .అనంతరం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్బంగా చంద్ర బాబు నాయుడు చేస్తున్న పరిపాలనపై పలువురు ప్రసంగించారు. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం నాయకులు సునీల్ కుమార్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రెడ్డి ప్రసాద్ రెడ్డి, అమర్నాథ్, నారాయణ, వెంకటరమణారెడ్డి, మారుతీశ్వర్ రెడ్డి,వసంత్ కుమార్ ,ఇర్షాద్ ,రత్న ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని నూతన సమావేశభవనంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ వారం రద్దు చేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ముస్లీం పండుగ రంజాన్ పర్వదినం కావడంతో ప్రభుత్వం సెలవు ప్రకటించిందని, ఈ మేరకు సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఎవ్వరు ఈ సోమవారం సమస్యలు చేతపట్టుకుని కలెక్టరేట్‌కు రావద్దని ఆయన కోరారు.

## 3న సంత గుత్త హక్కుల లీజు వేలం

**యాదమరి, మార్చి 29 ప్రభాతవార్త:** యాదమరి పంచాయతీ జోడిచింతల సమీపంలోని యాదమరి పంచాయతీ సంత గుత్త హక్కుల లీజు వేలం ఏప్రిల్ 3వ తేదీ సంత ఆవరణలోని ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డు వద్ద సాయంత్రం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సంత వేలం పాటలో పాల్గొనదలచిన వారు అప్‌సెట్ ప్రైజ్‌లో 25 శాతం డిపాజిట్ చేసి వేలం పాటల్లో పాల్గొనవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ సంత వేలం పాట నిర్వహించడానికి మండల ఉన్నత అధికారులు హాజరు కానున్నారని కార్యదర్శి తెలిపారు.

## ప్రజల శ్రేయస్సు కోసమే తెలుగుదేశం ఆవిర్భావం



**గుడిపాల, మార్చి 29 ప్రభాతవార్త:** ప్రజా శ్రేయస్సు ఆకాంక్షించి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ సిఆర్ రాజన్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, మేయర్ అముద, మాజీ జడ్పీటిసీ సుమతి మరళి, నాయకులు బాలాజీ నాయుడు, తుమ్మల సాంబశివనాయుడు, సీటర్, అనిల్‌కుమార్ చంద్రమోహన్, ఉదయ్, బాల, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు రిజిస్ట్రార్ కార్యాలయాలకు సెలవు రద్దు

**చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు జిల్లాలో ఆది, సోమవారాలు ప్రభుత్వ సెలవు రోజులు అయినప్పటికీ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు మాత్రం విధులు నిర్వర్తిస్తాయని జిల్లా రిజిస్ట్రార్ రమణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ కార్యాలయం యధావిధిగా అంటే ఉదయం 11 గంటల నఉండి సాయంత్రం 5.30 గంటల వరకు పని చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ రెండు రోజులు రిజిస్ట్రేషన్ సేవలను ఉపయోగించుకోవాలని, అలాగే ఏప్రిల్ 2వ తేదీ నుండి చిత్తూరు రిజిస్ట్రార్ ఆఫీసు(చిత్తూరు అర్బన్), సబ్ రిజిస్ట్రాఆర్ ఆఫీసుల్లో స్లాట్ బుకింగ్ పద్దతిలో చేయబడుతాయని, ఈ విషయంను ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

## చిత్తూరు అభివృద్ధిని చూసి ఓర్వలేక కుట్రలు

**చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:** చిత్తూరు నగర అభివృద్దిని చూసి ఓర్వలేని కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. వైకాపా సోషల్ మీడియా మూకల దాడిలో గాయపడి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని శనివారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికల ఫలితాలు రోజున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎందుకు బతికి వున్నాము! అని ఆలోచించేలా చేస్తామని వైకాపా మూకలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారన్నారు. సోషల్ మీడియాలో స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని, తనపై వ్యక్తిగతంగా, పార్టీపరంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రెచ్చగొట్టే వాఖ్యలు, మీమ్స్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలను ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ బిఎస్.రాజసింహులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు.

## చిత్తూరులో వైకాపా నేతపై దాడి

చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:

చిత్తూరులో ప్రతిపక్ష వైకాపా నేత మురళీరెడ్డిపై శుక్రవారం రాత్రి కొంతమంది వ్యక్తులు దాడులకు పాల్పడ్డారు. అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ నేత 30 మంది అనుచరులతో కలిసి కొంగారెడ్డిపల్లిలోని మురళీరెడ్డి ఇంటిపై శుక్రవారం రాత్రి దాడి చేశారు. మురళీరెడ్డి ఇంటిపై ఒక్కసారిగా దాడి చేయడంతో ఇంట్లో వున్న మురళీరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. చిన్న పిల్లలు ఏం జరుగుతుందో! ఏమో! అని భయపడి మంచాల కింద దాక్కున్నారు. ఈ క్రమంలో మురళీరెడ్డిపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన తెలుగుదేశం మద్దతుదారులు అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ మురళీరెడ్డిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరించారు. చిత్తూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి శుక్రవారం రాత్రి మురళీరెడ్డిని ఆసుపత్రిలో పరామర్శించారు.

## పలమనేరులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

పలమనేరు,మార్చి 29,ప్రభాతవార్త:



పలమనేరు పట్టణంలో ఘనంగా తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం ఆ నాడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ నేడు పేదల పక్షాన ఎల్లపుడు నిలుస్తూ వారి అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలాజీ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ,నాయకులు కుట్టి,సోమశేఖర్ గౌడ్,నాగరాజు రెడ్డి,గిరిబాబు,నాగరాజు,ఖాతా,చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి ఎస్ఐగా ధనంజేయ రెడ్డి



**పలమనేరు,మార్చి 29,ప్రభాతవార్త:** పెద్దపంజాణి ఎస్ఐగా ధనంజేయ రెడ్డి శనివారం బాధ్యతలను స్వీకరించారు.చిత్తూరు విఆర్ నుండి ధనంజేయ రెడ్డి బదిలీపై పెద్దంజాణి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఎస్ఐగా పని చేసిన సహదేవి బదిలీపై చిత్తూరు పిసిఆర్ వెళ్లడం జరిగింది.ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ధనంజేయ రెడ్డి శనివారం పలమనేరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డిను మర్యాద పూర్వకంగా కలిశారు

## విద్యార్థి అదృశ్యం



**బంగారుపాళ్యం, మార్చి 29 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జి.మంజునాథ్(13) అదృశ్యం అయినట్లు కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఈ విద్యార్థి స్వస్థలం పలమనేరు రూరల్ మండలం టి.ఒడ్డూరు గ్రామం అని, ఈ విద్యార్థి స్థానిక ఎస్సీ బాలుర హాస్టల్‌లో వుంటూ చదవుకుంటున్నాడన్నారని ఆయన తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తల్లిదండ్రులు మందలించారనే నేపంతో హాస్టల్ నుండి ఎవరికి చెప్పకుండా అదృశ్యం అయ్యాడు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

## సమసమాజ స్థాపన కోసం ఆవిర్భవించిందే తేదేపా



**చౌడేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త** సమసమాజ స్థాపన, పేదోడికి న్యాయం చేయాలని కాంక్షతో పుట్టింది తెలుగుదేశం పార్టీ అని పలువురు కొనియాడారు. తేదేపా 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండులో తెలుగు తమ్ముళ్ళు జెండాను ఎగోరసి, కేక్‌కట్‌చేసుకొని అందరికీ పంచి పెట్టారు. సామాన్యుల గుండె చప్పుడు తేదేపా అనీ, రామన్న రాజ్యం చంద్రన్నతో సాధ్యమవుతుందన్నారు. తేదేపా నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, పవన్‌కుమార్, నారాయణరాజు, వెంకట్రమణ, పంజాని పల్లిబాబునాయుడు,విజయభాస్కర్‌రెడ్డి, మునివెంకటప్ప, అర్జున్‌రాయల్, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శనివారం పూజలందుకొన్న వేణుగోపాలస్వామి



**చౌడేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త** స్థానిక రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు జరిగాయి. ఉదయాన్నే ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వివిధ పుష్పాలు, జలాలతో స్వామి, అమ్మవార్లను అభిషేకించి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి పూజలో పాల్గొన్నారు. ఉభయదారులు భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## వైభవంగా అర్జున్ తపస్మాన్

**కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త** పులిచెర్లలో జరుగుతున్న మహాభారత యజ్ఞం అందర్నీ అలరిస్తున్నది. మహాభారత యజ్ఞంలో భాగంగా శుక్రవారం అర్జున్ తపస్మాన్ వైభవంగా నిర్వహించారు. మహాభారత యజ్ఞంలో పగలు హరికథ రాత్రివేళ సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు మహాభారత యజ్ఞంలో పాల్గొని హరికథలు వింటూ సాంస్కృతి కార్యక్రమాలను వీక్షిస్తున్నారు.

## నేటి నుంచి సీతారామస్వామి వసంత నవరాత్రోత్సవాలు

**చిత్తూరురూరల్, మార్చి 29 ప్రభాతవార్త:** చిత్తూరు-పెనుమూరు జాతీయ రహదారిలో వెలసిన శ్రీ వాగ్దేవి సవితా సేవాశ్రమంలో మార్చి 30 నుంచి ఏప్రిల్ 10వ తేది వరకు శ్రీసీతారామస్వామి వసంత నవరాత్రోవాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ అధినేత స్వామిని పూజానంద, ప్రధాన కార్యదర్శి హరగోపాల్‌లు తెలిపారు. నవరాత్రోవ్సవాల్లో భాగంగా 6వ తేది అభిజిత్ లగ్నంలో శ్రీసీతారామస్వామి కళ్యాణం, 7న పవళింపు సేవ, 10వ తేది శ్రీరామహోమంతో ముగియనున్నాయని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివవారికి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## బిసిఎన్ ట్రస్ట్‌చే పేదముస్లింలకు రమజాన్ తోఫా పంపిణీ

**కుప్పం, మార్చి 29 ప్రభాతవార్త** కుప్పం బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బిసి నాగరాజ్ అధ్వర్యంలో శనివారం ముస్లింల పవిత్ర రమజాన్ పండగను పురస్కరించుకుని 160 పేద ముస్లిం కుటుంబాలకు రమజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలు రమజాన్ పండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలనే ఆశయంతో తమవంతుగా తాము సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శాంత నాగరాజ్, డా॥ సునీల్‌రాజ్, సాగర్‌రాజ్ పాల్గొన్నారు.

## నారా భువనమ్మకు కలసిన మిస్ ఆంధ్ర యూనివర్‌చందన జయరాం



**కుప్పం, మార్చి 28 ప్రభాతవార్త** నాలుగు రోజుల కుప్పం పర్యటనకు విచ్చేసిన సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మిస్ ఆంధ్ర యూనివర్స్ చందన జయరాం మర్యాదపూర్వకంగా కలిశారు. పిఇఎస్ అతిథిగృహంలో ఆమె నారా భువనమ్మను కలసి తాను మిస్ ఆంధ్ర యూనివర్స్‌గా ఎంపికైన విషయం తెలియజేశారు. నారా భువనమ్మ చ ందన జయరాంను ఈసందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఆమె కుటుంబీకులు ఉయ్యాల జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్ఎం కాలేజ్‌లో ఉగాది మహోత్సవ సంబరాలు



**కుప్పం, మార్చి 29 ప్రభాతవార్త** స్థానిక ఐఆర్ఎం కళాశా లలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది ముం దస్తు వేడుకలను శనివారం కళాశాల ఛైర్మన్ బిఎం దయానిధి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసం దర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి నూతన ఏడాదిలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భవిష్యత్తులో అన్నిమతాలకు చెందిన పండగలు నిర్వహిస్తామన్నారు. సర్వమానవ సౌభ్రాతృత్వంతమ అభిమతమన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మిదేవి, ఐడిపిఎస్ ప్రిన్సిపాల్ అరుల్‌రాజ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిత్తూరురూరల్, మార్చి 29 ప్రభాతవార్త:** యావత్ తెలుగు రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని, తెలుగు ప్రజల ఆత్మగౌరవవాన్ని చాటి చెప్పడానికి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ కార్యదర్శి 32వ డివిజన్ ఇన్‌ఛార్జీ బెల్లం సతీష్, జాతీయ బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతిలు పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నేతృత్వంలో డివిజన్ నాయకురాలు నల్లాటూర్ హేమావతి తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకొని చిత్తూరు ఎమ్మెల్యే నియోజకవర్గంను రూపురేఖలు మారిస్తున్నారనీ, అలాగే సభ్యత్వనమోదులో కూడా రాష్ట్రస్థాయిలో చిత్తూరునియోజకవర్గం మొదటిస్థానంలో నిలబడడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆనంద్, ఎమ్మెస్‌నాయుడు, హేమగిరి, ఎల్లప్ప, శ్రీనివాసులు, మహిళలు మీనా, గిరిజ, రమాదేవి, ప్రియా, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కెసి ఆస్పత్రిలో ఉచిత చక్కెర వ్యాధి పరీక్షలు



**కుప్పం, మార్చి 29 ప్రభాతవార్త** కుప్పంలోని కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఏప్రిల్ 2వతేది నుంచి 15రోజులపాటు ఉచిత చక్కెర వ్యాధి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ఛైర్మన్ డా॥ మంజునాథ్ తెలిపారు. ఎఫ్‌బిఎస్, పిబిఎస్ రక్తపరీక్షలు సైతం ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## లయన్స్‌క్లబ్‌చే ఉచిత గుండె పరీక్ష శిబిరం

**కుప్పంరూరల్, మార్చి 29 ప్రభాతవార్త** కుప్పం లయన్స్‌క్లబ్, బిఆర్‌డి ఆస్పత్రి, బెంగళూరు వైదేహి ఆస్పత్రి అధ్వర్యంలో శనివారం కుప్పంలో ఉచిత గుండె, నరాల పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. సుమారు వందమంది శిబిరంకు హాజరు కాగా వారికి పరీక్షలు జరిపిన వైద్యులు పదిమందిని ఉచిత గుండె చికిత్సకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి ఎంఎస్ డా॥ విజయకుమారి, సీనియర్ గైనకాలజిస్ట్ డా॥ హరిత, డా॥ మోహిత్, డా॥ నిరోషా, లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, సభ్యులు సెల్వం, సెంధిల్, చరణ్, కృష్ణమూర్తి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బోదగుట్టపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**కుప్పంరూరల్, మార్చి 29 ప్రభాతవార్త**



మండలం లోని బోదగుట్టపల్లిలో శనివారం తహశీల్దార్ చిట్టి ాబు అధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిం చారు. ఈసందర్భంగా గ్రామంలో సభ ఏర్పాటు చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో ప్రభుత్వం తరపున మౌలిక వసతుల కల్పనకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా రెండుగ్లాసుల విధానం ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, విఆర్వో గోవిందరాజులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయుడు మృతి



**సదం, మార్చి 29, ప్రభాతవార్త** సదుం మండలం ఎర్రతి వారి పల్లి పంచాయతీ గొడ్లవారిపల్లికి చెందిన కేతం రమణయ్య (61) అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనారోగ్యంతో శుక్రవారం మదనపల్లిలో మృతి చెందారు. ఆయన 20 ఏళ్ల పాటు చౌడేపల్లి మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేశారు. అనంతరం మదనపల్లి మండలం బస్నికొండ మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో అక్కడే చికిత్స తీసుకుంటూ మృతి చెందాడు. ఆయన ఉపాధ్యాయ యుటిఎఫ్ యూనియన్ లో క్రియాశీలకంగా పని చేశారు. యుటిఎఫ్ నాయకులు శనివారం గొ డ్లవారి పల్లెలోనే ఆయన స్వగృహానికి వచ్చి అతని భౌతిక కాయం పై యూటీఎఫ్ జెండాను కప్పి, ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి వి. రమణ, మల్లేపల్లి శ్రీనివాసులు, ఎస్వీ రమణ, యుటిఎఫ్ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు కల్పనకు చర్యలు

## - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:
చిత్తూరు జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని జ్యోతిరావ్‌పూలే భవన్ డిఆర్‌డిఎ సమావేశభవనంలో శనివారం ఈస్ట్ మన్ ఎక్స్‌పోర్ట్ క్లాతింగ్ ప్రైవేటు లిమిటెడ్ వారి సంస్థలో పని చేయడానికి అవసరమైన సిబ్బంది కోసం చిత్తూరు రూరల్, చిత్తూరు అర్బన్, గుడిపాల, బంగారుపాళ్యం మండలాల్లోని స్వయం సహాయ సంఘాల మహిళల్లో టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలతో ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పనలో భాగంగా ఈస్ట్‌మన్ ఎక్స్‌పోర్ట్ గార్మెంట్ కంపెనీ తమ గార్మెంట్ స్థాపనకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ గార్మెంట్ స్థాపనకు అవసరమైన భూ కేటాయింపులను పరిశీలించడం జరుగుతుందన్నారు. గార్మెంట్ నిర్వహణకు సంబంధించి నైపుణ్యం కల్గిన టైలరింగ్‌లో శిక్షణ పొందిన అనుభవం వున్న




మహిళలు అవసరం అన్నారు. స్థానికంగా వున్న ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంబవన దిశా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు అత్యధికంగా తమిళనాడులోని వేలూరు, కర్నాటకలోని బెంగళూరుకు ఉపాధి అవకాశాల నిమిత్తం వెళ్ళడం జరుగుతున్నదన్నారు. గార్మెంట్స్‌లో పని చేయడానికి ఆసక్తి కల్గిన మహిళల జాబితాను ఎపిఎంలు సిద్ధం చేయాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్త సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టడంలో భాగంగా సిఎం నారా చంద్రబాబునాయుడు మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మహిళలు గౌరవంగా పని చేయడానికి చొరవ చూపి ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిసీ కార్పొరేషన్ ఇడి, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి మాట్లాడుతూ బిసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మెప్మా పిడి రవీంద్ర, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం సూరిబాబు, ఎపిఐఐసి జెడ్ఎం సుబ్బారావు, ఈస్ట్‌మన్ ఎక్స్‌పోర్ట్ ప్రతినిధి మొహియుద్దీన్, జిల్లా నైపుణ్యఅభివృద్ధి అధికారి గుణశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి పద్మజ, డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, జిల్లా లేబర్ అధికారి ఓంకార్, స్వయం సహాయక సంఘ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అట్టహాసంగా భూమి పూజలు- పనులు ప్రారంభంలో జాప్యం

## -అటకెక్కిన అభివృద్ధి -మురుగుతున్న నిధులు..? -పనుల ప్రారంభం ఎపుడో..!





సత్యవేడు, మార్చి 29, ప్రభాతవార్త:
సత్యవేడు నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛగా మిగిలిన టిటిడి కళ్యాణ మండపం నిర్మాణం 'కల'గానే మిగిలిపోయింది. పలుమార్లు భూమిపూజలు చేసినప్పటికీ పనుల్లో పురోగతి లేక అవురమంటున్న పరిస్థితి నెలకొని ఉంది. సత్యవేడు సంతమైదానం ప్రాంతంలో టిటిడి కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన గత వైపిసి ప్రభుత్వ పాలనకు మునుపు నుంచే ఆలోచనకు నాంధి పడింది. అయితే ప్రజలు కోరుకుంటున్నట్లుగా ప్రతిపాదనలు, ప్రణాళికలు నామమాత్రంగా మిగిలాయి.

**-టిటిడి కళ్యాణ మండపానికి రెండుమార్లు భూమిపూజలు :**

గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టిటిడి చైర్మేన్ ధర్మారెడ్డి, పలువురు ప్రముఖులు ఎమ్మెల్యే ఆదిమూలం నేతృత్వంలో బలంగా భూమి పూజ చేశారు. మరలా తెదేపా తరపున రెండవమారు ఎమ్మెల్యేగా గెలిచిన ఆదిమూలం మరలా ఇక్కడ టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. కానీ ఇందుకు కెటాయించిన సుమారు రెండు కోట్ల రూపాయల నిధులను వినియోగించి పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు.

**- సత్యవేడు అభివృద్ధి ప్రశ్నార్థకమే..? :**

నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో అభివృద్ధి అటకెక్కింది. దశాబ్ధకాలంగా పలు అభివృద్ధి నిర్మాణాలు ప్రణాళికలతో నీరుగారిపోతున్నాయి. ప్రధానంగా సమ్మర్ స్టోరేజ్, టిటిడి కళ్యాణ మండపం, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, నిర్మాణాలకు నిధులు మురుగుతున్నా పనులు మొదలుపెట్టలేని స్థితిలో పాలకపక్షం ఉందంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు అలసత్వం, ప్రజాప్రతినిధుల నిద్రావస్థ, సమన్వయం లేని పాలనతో సత్యవేడు అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. ఇకనైనా సత్యవేడు అభివృద్ధి పనులను భూమి పూజలకు పరిమితం చేయకుండా పనుల్లో పురోగతి సాధించేలా ఎమ్మెల్యే ఆదిమూలం నియోజవర్గఅభివృద్ధిపై దృష్టిసారించాలని సత్యవేడు వాసులు కోరుతున్నారు.

# ఉగాదికి ముస్తాబైన దేవాలయాలు



పుత్తూరురూరల్, మార్చి 29 ప్రభాతవార్త: పట్టణంలోని పలు దేవాలయాలు శ్రీ విశ్వావసునామ సంవత్సరం(ఉగాది) పండుగ సందర్భంగాపలు ఆలయాలు సందర్భంగా పలు ఆలయాలు ముస్తాబయ్యాయి. దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు, అలాగే శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గీతా మందిరంలో శ్రీకృష్ణ భగవానుడికి ఉదయం 8 గంటల నుంచి పాలాభిషేకం, ప్రత్యేక కార్యక్రమాలు, అలాగే సాయిబాబా, కావమ్మ మారయ్య, గ్రామదేవత ఆరేటమ్మ, ఓంశక్తి, ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో అలంకరణలు, అభిషేకాలు, ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాల్లోకూడా విశేష పూజలు నిర్వహించనున్నారు.




# రికార్డు స్థాయిలో శనీశ్వర: రాహుకేతుదోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం శనీశ్వరస్వామి, రాహుకేతుదోష నివారణ పూజలు రికార్డు స్థాయిలో జరిగాయి.శనివారం శనిగ్రహం రాశిమారిన సందర్భంగా శనీశ్వరునికి రికార్డు స్థాయిలో పూజలు జరిగాయి.అధికారులు అందించిన సమాచారం మేరకు 347 అభిషేకాలు జరిగినట్లు సమాచారం.ఇక రాహుకేతుదోష నివారణ పూజలు 6027 జరిగినట్లు ప్రకటించారు. సాధారణంగా ఆలయానికి అమావాస్య, పౌర్ణమిల సందర్భంగా భక్తులు కిట లాడుతారు.ఈ నేపధ్యంలో శనివారం అమావాస్య రావటంతో భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. అయితే ఆలయాధికారులు ఎన్నో సంస్కరణలు చేపడుతున్నా దళారులు రక రకాల మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇక ఆలయానికి భక్తులు 20వేలకు పైగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు తెలిపారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల అభిషేకాలు 129 జరిగాయి సాయంత్రం నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు రికార్డు స్థాయిలో 70 జరిగినట్లు ఆలయాధికారులు తెలిపారు.

**పలు సంస్కరణలు: సత్ఫలితాలు:**

శ్రీకాళహస్తీశ్వరాయానికి సంబంధించి అధికారులు చేపడుతున్న పలు సంస్కరణలతో భక్తులు సంతృప్తి చెందుతున్నారు. ముఖ్యంగా గతంలో సన్నిధివీధిలో గంటల తరబడి ట్రాఫిక్ స్థంభించేది. అయితే మహాశివరాత్రికి ముందు ఆలయాధికారులు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో రోడ్లను వెడల్పు చేయటంతో పాటు ఎండలను దృష్టిలో ఉంచుకొని కాళ్లు కాలకుండా జల వినాయక ఆలయం నుంచి నాల్గవ గేటు వరకు ఎర్రతివాచి పరచారు.దాంతో భక్తులు సంతృప్తి చెందుతున్నారు. అలాగే తేరువీధిలో కూడా నీడ కల్పించాలని కోరుతున్నారు.




# అటవీ భూముల్లో గ్రావెల్ తవ్వకాలు ...

## పట్టించుకోని పారెస్టు అధికారులు ...



అరవపెరిమిడి సమీపంలో పారెస్టు అటవీ భూముల్లో గ్రావెల్ తవ్వలు చేపడుతున్న దృశ్యం.



పారెస్టు ప్లాంటీషన్‌లో గ్రావెల్ తరళించేందుకు అక్రమంగా వేసిన రోడ్డు.

నాయుడుపేట మర్చి 29 ప్రభాతవార్త ;
కొంతమంది గ్రావెల్ మాపియా దారులు పారెస్టుకు సంబందించిన అటవీ భూముల్లో అక్రమంగా రోడ్లువేసుకొని రాత్రిసమయంలో భారీయంత్రాలతో గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్న సంబందిత పారెస్టు అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు.నాయుడుపేట మండలంలోని అరవపెరిమిడి గ్రామసమీపంలో పుదూరు బీటుకు చెందిన జామాయిల్ ప్లాంటీషన్ మద్యలో ఉన్న అటవీ భూములో కొంతమంది అక్రమార్కులు రాత్రిసమయంలో గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. నాయుడుపేటలో లేవుట్ల నిర్మాణానికి గ్రావెల్‌కు మంచి గిరాకి ఉండటంతో అక్రమార్కుల వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతొంది. అంతేకాకుండ గ్రావెల్ తరళించేందుకు అటవీ భూముల్లో నిబంధనలకు విర్దుంగా రోడ్డు నిర్మించడంపై పలువిమర్శలు వ్యక్తమౌతున్నాయి. అదేవిధంగా దొరవారిసత్రం మండలంలోని పూలతోట మిట్టలో సిజెఎఫ్ భూములో గతకొంతకాలం నుండి గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్న రెవెన్యూ-మైనింగ్-పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.భారీయంత్రాలతో గ్రావెల్ తరళించడం వల్లన రోడ్లు గుంటలుపడి అధ్వానంగా మారుతున్నాయని ఆయాగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాఉన్నతాధికారులు స్పందించి గ్రావెల్ మాపియాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి ఇంట్లో ఆనందం- కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:
తెలుగు నూతన సంవత్సరాది విశ్వ వాసునామ ఉగాది పురస్కరించుకుని ప్రతి ఇంట్లో ఆనందం వెల్లి విరియాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆకాంక్షించారు. తెలుగు నూతన సంవత్సరం ఉగాది పురస్కరించుకుని శనివారం జిల్లా ప్రజలకు కలెక్టర్ సుమిత్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది కొత్త ఆశలతో ప్రారంభించే ప్రతి పనిలో ప్రతి ఒక్కరికి విజయం సిద్ధించాలని ఆయన ఆకాంక్షించారు.






## 31లోపల జిఎస్‌టి రిటర్న్‌లు సమర్పించవచ్చు.

అసిస్టెంట్ కమిషనర్ జీ.పద్మావతి

**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త**

ప్రభుత్వానికి చెల్లించాల్సిన జిఎస్‌టి రిటర్న్‌లను ఈ నెల 31 లోపల సమర్పించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అసిస్టెంట్ కమిషనర్ జి.పద్మావతి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.వరుసగా సెలవు దినాలు రావటంతో ఇబ్బందిగా మారిందని అయితే ప్రభుత్వం ఈ నెల 30,31వ తేదుల్లో కూడా చెల్లించుటకు అవకాశం కల్పించిందని ఆమె పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దృష్ట్యా వరుస సెలవులను పరిగణలోకి తీసుకొని జిఎస్‌టి సమర్పించే వారు ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రిటర్న్‌లను డిపాల్ట్ చేసే పన్ను చెల్లింపు దారులకు ఆలస్య రుసుముతో పాటు వడ్డీ విధించబడుతుందన్నారు. ఆలస్య రుసుము,వడ్డీలు నివారించుటకు పన్ను చెల్లింపు దారులు సహాకరించాలన్నారు.

## రంజాన్ ఉపవాసదీక్షలకు హాలీం,పండ్లు పంపిణి



**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తిలోని మైనారిటి ముస్లింలకు శనివారం కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో హాలీం,పండ్లను అందజేసారు. శనివారం పట్టణంలో మహమ్మదీయ మసీదులో ఇఫ్తార్ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షలు బాలగువం బాబు,శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయ కర్త తలపా దామోదర్‌రెడ్డిలు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా వారుమాట్లాడుతూ రంజాన్‌మాసంలో ముస్లింలు ఎంతో నియమనిష్టలతో కఠోర దీక్షలుగా ఉపవాసాలను పాటిస్తారన్నారు. మత సామరస్యం దృష్ట్యా తాము కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ కరిముల్లా, షేక్ అన్వర్, కరీముల్లా, పఠాన్ అల్తాప్, షేక్ రియాజ్, పఠాన్ ఖాదర్‌వలి, వెంకీ కన్నప్ప, బీహారి, చిట్టిబాయ్ మసీదు నిర్వాహాకులు పాల్గొన్నారు.

## బడి సుధా ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిరుపతిరూరల్, మార్చి29 ప్రభాతవార్త:**



తిరుపతిరూరల్ పుదిపట్ల గ్రామ పంచాయతీలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం సర్పంచ్ బడి సుధాయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎన్టీర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి, జై ఎన్టీఆర్, జైజై చంద్రబాబు అంటూ నినాదాలు చేసారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలకు బడి సుధా యాదవ్ అల్పాహారం అందించారు. ఈ సందర్బంగా బడి సుధాయాదవ్ మాట్లాడుతూ నిమ్నజాతులకు రాజ్యాధికారం కోసం ఎన్టీర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి, తెలుగుప్రజల ఖ్యాతి మరింత చాటిచెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడి రవీంద్ర, వెంకటముని, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లి,వెంకటపతినగర్‌లలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిరుపతిరూరల్, మార్చి29 ప్రభాతవార్త:**




టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు శనివారం చెర్లోపల్లి, వెంకటపతినగర్‌లలో ఘనంగా నిర్వహించారు. చెర్లోపల్లి టిడిపి అధ్యక్షుడు విప్పర్ల లోకేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళ్ళు అర్పించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, రుద్రయ్య, శంకర్‌నాయుడు, దాము, సిఆర్.నాయుడు, దేవయ్య, వెంకటరమణ, తేజ, దాము, శరవణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటిఎద్దడి లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

-సర్పంచ్‌లు కార్యధర్శులు సమన్వయంతో పని చేయాలి

-తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్‌రెడ్డి

**తిరుపతిరూరల్, మార్చి29 ప్రభాతవార్త:**




వేసవిలో వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్ పంచాయతీ కార్యధర్శులకు సూచించారు. శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యధర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపిపి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యధర్శుల మధ్య సత్సంబంధాలు బాగుండాలని, ఇద్దరు సమన్వయంతో పని చేసినప్పుడు పంచాయతీ అభివృద్ధి పథంలో పయణిస్తుందని తెలిపారు. పంచాయతీలో అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్ర, ఉప మండలాధ్యక్షులు విడుదల మాధవరెడ్డి, వేముల యశోధ, ఇవోపిఆర్డీ మాధురి, పంచాయతీరాజ్ ఏఇ ఉదయ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ హింత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**వడమాలపేట, మార్చి 29 ప్రభాతవార్త:**



టీడీపీ ఆవిర్భావ దినోత్సవంను శనివారం వడమాలపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కావలి వీధిసర్కిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో నాయకులు ధనంజయలునాయుడు, వెంకటయ్య, లక్ష్మిప్రసన్న, హేమావతి, ధనలక్ష్మి, డిల్లీ, రాధాకృష్ణ, శివరాయల్, గురునాథం బాబు, ఉమాపతిరావు, శోభనాద్రి యాదవ్, దేవా, మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వడమాలపేట పంచాయతీకి రూ.3.64 లక్షలు ఆదాయం

**వడమాలపేట, మార్చి 29 ప్రభాతవార్త:** మేజర్ పంచాయతీ వడమాలపేటకు బస్టాండ్, షాపులు వేలం ద్వారా రూ.3 లక్షల 64 వేల 700 లు ఆదాయం వచ్చినట్టు ఈవోపీఆర్‌డీ దయాసాగర్ తెలిపారు. శనివారం నిర్వహించిన వేలంలో ప్రైవేటు బస్టాండ్ రూ.2,7,500లు, మూడు గదులకు రూ.94,200లు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రితేష్, సర్పంచ్ మునెమ్మ, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు

**సత్యవేడు, మార్చి 29 ప్రభాతవార్త:**



సత్యవేడు మండలం దాసుకుప్పం గ్రామంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త తొలగింపుకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ రవిరెడ్డి ఆధ్వర్యంలో చెత్త తొలగింపు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బృందావనంసమీపంలో పేరుకుపోయిన చెత్త తొలగించడం జరిగింది. ప్రొక్లైన్ వాహనంతో చెత్తను తొలగించి పరిశుభ్రతను తీసుకొచ్చారు. ప్రస్తుతం గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు సక్రమంగా అందకపోవడంతో వారు పని చేయడం మానేశారు. దీంతో ఎక్కడబడితే అక్కడ చెత్త పేరుకుపోతుంది. ఈ నేపథ్యంలో గ్రామసర్పంచ్ రవిరెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి చెత్త తొలగించే పనులను చేపట్టారు. అయితే రోజు వారిగా పోగౌతున్న చెత్తను ఎక్కడబడితే అక్కడ పడేయకుండా త్వరలోనే చెత్త కుప్ప తొట్టెలను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తెలిపారు. చెత్త కుండీలు ఏర్పాటైన తరువాత చెత్తను రోడ్డుపై పడేసే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం

-టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతిరూరల్, మార్చి 29 ప్రభాతవార్త:**



తెలుగు ప్రజల ఆత్మగౌరవం, తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాఫింప చేయటానికే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రఘునాధ్ రిసార్ట్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గశ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళ్ళు అర్పించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ 1982 మార్చి29న తెలుగుదేశం పార్టీని ఎన్‌టిఆర్ స్థాపించారని, ఆరోజు నుండి ఈరోజు వరకు తెలుగు జాతి ఖ్యాతిని ఇమడింప జేస్తుందని తెలిపారు. పార్టీని స్థాపించి, తక్కువ కాలంలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి, తెలుగుదేశం పార్టీని ప్రపంచ నలుమూలల వ్యాఫింపజేసి, తెలుగు ప్రజలకు గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, అలిమినేని మధు, మధుశేఖర్, శ్రీధర్‌నాయుడు, ఇస్మాయల్,కత్తి సుధాకర్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తనపల్లిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**తిరుపతిరూరల్, మార్చి29 ప్రభాతవార్త:**



తిరుపతిరూరల్ మండలం తనపల్లి గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తనపల్లి టిడిపి అధ్యక్షుడు బయన్నగారి బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే, తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు వ్యాఫింపజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి పథంలో నడవటానికి అడుగులు వేస్తుందని, ఎమ్మెల్యే నాని ప్రజాభిమానాన్ని చూరగొన్న నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగార్జున,రాంప్రసాద్‌రెడ్డి, వెంకట్రామయ్య, సందీప్, సుబ్రమణ్యం, గంగయ్య, చిరంజీవి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

:

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణి

**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తికి చెందిన పలువురు బాధితులకు శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సిఎం సహాయ నిధి చెక్కులను అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిరుపేదలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. గతంలో కార్పొరేట్ ఆసుపత్రులకు వైకాపా పాలకులు బిల్లులు చెల్లించక ఆరోగ్య వైద్యసేవలను ఆసుపత్రి యాజమాన్యాలు నిలిపివేసాయన్నారు. గతంలో సిఎం సహాయ నిధి అస్మదీయులకే అందించే వారని కానీ నేడు కూటమి ప్రభుత్వం పార్టీలతో ప్రమేయం లేకుండా ప్రతి భాధితునికి సహాయం అందిస్తున్నారన్నారు.శనివారం పార్టీ కార్యాలయంలో 11 మంది బాధితులకు చెక్కులను అందించారు. నియోజకవర్గంలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడుతున్న సి శ్రీనివాసులు, జి.సుబ్రమణ్యం, బి.బాబునాయుడు, అమృతవల్లి, సుదర్శనం, టి.నీలమ్మ, టి.మునెయ్యఆచారి, పి.సుబ్బలక్ష్మి, ఆర్‌భారతి, వి.కీర్తన, ఎం.తేజకీర్తిలకురూ.19,69,814ల చెక్కులను అందించారు. ఇందులో ఎం.తేజకీర్తికి మాత్రము రూ.11లక్షల సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు జి.విజయకుమార్‌నాయుడు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకుల జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో జరుపుటకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్ జన్మదిన సందర్బంగా పార్టీ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేసారు. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సారథ్యంలో దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ ఏర్పాటు చేసి జన్మదినం జరుపుకుంటున్న దుర్గా ప్రసాద్‌కు తినిపించి జన్మదిన శుభాకాంలక్షలు తెలిపారు. దుర్గా ప్రసాద్ మాజీ కౌన్సిలర్‌గానే కాకుండా పట్టణ తెలుగు యువత అధ్యక్షుడుగా పని చేసారు.ఈ కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్,మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు, డిల్లిబాబు, కంఠారమేష్,కన్నలి ప్రతాప్‌రెడ్డి, నింద్ర సుధాకర్, పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, మాజీ అధ్యక్షురాలు బి.రేణుకాదేవి,మాజీ కౌన్సిలర్ సుప్రజ పార్టీ క్యాడర్ పాల్గొన్నారు.

## పేదల అబివృద్ధి కోసమే పుట్టంది తెలుగుదేశం పార్టీ

**నింద్ర,మార్చి 29 ప్రభాతవార్త :**



ఎదల అబివృద్ధి కోసమే పుట్టన పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి సినియర్ నాయకులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి తెలిపారు.శనివారం మండల కేంద్రంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండల టిడిపి అధ్యక్షులు పేరం వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో నాయకులు,కార్యకర్తలు,అబిమానులు పెద్ద ఎత్తున పాల్గోని కేక్ కట్ చేసి ఘనంగా జరిగింది.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పేద,బడుగు వర్గాల ప్రజలను అబివృద్ధి చేయడానికి పార్టీని స్థాపించి వారిని అనేక విధాలుగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ఆదుకున్నారని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అతని అడుగుజాడలో నడుస్తు పేద ప్రజల అబివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యస్‌సి సెల్ ఉపాధ్యక్షులు ధశరద వాసు,నాయకులు రవినాయుడు,బాబుయాదవ్,రమేష్,పరదేశి,భాస్కర్,విజయకుమార్,ఎజె రవినాయుడు,రెడ్డివారి భాస్కర్‌రెడ్డి,క్రిష్ణయ్య,గాలి రమేష్‌నాయుడు,రామ్మూర్తి,లోకనాధంనాయుడు, మురళీనాయుడు,కుప్పానాయుడు,జయచంద్రనాయుడు,జగన్ తదితరులు పాల్గోన్నారు.

## మాజీ మంత్రి రోజా జైలుకెళ్లడం ఖాయం

విజయ్‌బాబు

**పుత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీతో పాటు ఆ నాయకులను విమర్శిస్తూ ఇష్టానుసారం మాట్లాడిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా త్వరలోనే జైలుకెళ్లడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు అన్నారు. శనివారం టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆయన నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటికొచ్చినట్టు మాట్లాడిన బోరుగడ్డ అనీల్, వల్లభనేని వంశీ, పోశాని కృష్ణమురళి జైలు కెళ్లారని తెలిపారు. ఇప్పటికే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు నిర్వహిస్తోందని, ఎపిఐఐసి ఛైర్మన్‌గా వున్నపుడు రోజా అవినీతికి పాల్పడిందని ప్రభుత్వం వద్ద సమాచారం వుందని ఆ నేపథ్యంలో ఆమె జైలుకు వెళ్లక తప్పదని స్పష్టం చేశారు. టిడిపిని స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించి తెలుగు ప్రజలకు గుర్తింపు తీసుకువస్తే, ఆయన అడుగు జాడల్లో చంద్రబాబునాయుడు అన్ని రంగాల్లో తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. టిడిపి సభ్యుడిని అయినందుకు తనకు గర్వకారణంగా వుందని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జి.ధనపాల్, నాయకులు దాసరి విజయ్‌చౌదరి, కుమార్ రెడ్డి, మధుసూదన్‌రాజు, పరంధామ్, అజయ్ చౌదరి, చంద్రయాదవ్, నాగరత్నం, విజయ్‌శేఖర్‌నాయుడు, మణికంఠ, సారధి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి వ్యవస్థాపక దినోత్సవం

**పుత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త :**



రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య ఆధ్వర్యంలో శనివారం రూరల్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీరామారావు టిడిపిని స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా పరిపాలనలో కూడా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

***అంబేద్కర్ సర్కిల్‌లో***

స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో టిడిపి పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపిని స్థాపించి స్వర్గీయ ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

**పాకాల, మార్చి 29, ప్రభాతవార్త**



పాకాల మండలంలోని గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ 43 సంవత్సర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కుల మతాలకు అతీతంగా పార్టీ నేతలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

## షాది మహల్ లో ఇఫ్తార్ విందు

**పాకాల, మర్చి 29, ప్రభాతవార్త**



పాకాల మండలం దామల చెరువు గ్రామంలోని ముస్లిం సోదరుల కొరకు స్థానిక షాదీ మహల్ వేదికగా ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులి వర్తి నాని రంజాన్ మాసములో వక్క పొద్దుల వదిలే వేల శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రములో పాకాల మండల ముస్లిం సోదరులు, ఎన్డీఎ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె పల్లెల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సత్యవేడు, మార్చి 29 ప్రభాతవార్త:**



తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో పురుడు పోసుకుని ఆరు నెల్లోనే అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తిరుపతి జిల్లా సత్యవేడు మండలకేంద్రంలో టీడీపీ పార్టీ సమన్వయకర్త శ్రీపతిబాబు, పార్టీ పరిశీలకుడు చంద్రశేఖర్ నాయుడు సారథ్యంలో టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, మాజీ జడ్పీటీసీ సుందరరామిరెడ్డి, మాజీ ఎంపీపీ మస్తాన్ యాదవ్ నేతృత్వంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కేక్‌కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం




సూళ్లూరుపేట, మార్చి 29 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీలో పోటాపోటీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో కచ్చేరివీధిలోని రైల్వేగేటు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ఎన్టి రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల మనసుల్లో సుస్థిరస్థానం ఏర్పరచుకుందని తెలిపారు. చంద్రబాబునాయుడు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ ఆశయాలను నెరవేరుస్తూ ఆయన ఇచ్చిన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు చేపడుతూ ముందుకు సాగిపోతున్నారని అన్నారు. అలాగే నారా లోకేష్ పార్టీ కోసం ఎనలేని కృషి చేస్తూ కోటి సభ్యత్వాలు నమోదు చేయించడంలో కీలకపాత్ర వహించారని తెలిపారు. హనుమాన్‌వీధిలోని టిడిపి కార్యాలయంలో తిరుపతి పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ జెండా ఎగురవేసి కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టి రామారావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వేనాటి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పేదల కోసం పనిచేసిన పార్టీగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు సారథ్యంలో పార్టీ పనిచేస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, వేమసాని శ్రీనివాసులునాయుడు, పచ్చా మాధవనాయుడు, అలవల శ్రీనివాసులు, చిట్టేటి పెరుమాళ్లు, వేనాటి జనార్ధన్‌రెడ్డి, మెస్ రమణయ్య, పి.సుబ్బయ్య, విజయమ్మ, మంజుల, బుజ్జయ్య, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

కోట, మార్చి 29 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్‌లో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు వాకా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్టి రామారావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వాకా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి కష్టాలు వచ్చినా తెలుగుదేశం పార్టీ తట్టుకొని నిలబడిందన్నారు. దేశ రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ తమకు కన్నతల్లి లాంటిదన్నారు. ఎన్‌టిఆర్ పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారం దక్కించుకున్నారని గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి ఆ మహనీయుడు నాంది పలికారని చెప్పారు. పార్టీని లేకుండా చేయాలని కొందరు ప్రయత్నించినా అటువంటి వారు కాలగర్భంలో కలిసిపోయారని విమర్శించార. 43 ఏళ్లలో ఎన్నో సంక్షోభాలు వచ్చాయని, అయినా ఛాలెంజ్‌గా తీసుకొని పార్టీ అధినేత చంద్రబాబునాయుడు విజయాలు సొంతం చేసుకున్నారని చెప్పారు. అలాగే కేశవరంలో, కోటలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

## రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా ముందుస్తు ఉగాది వేడుకలు

చిల్లకూరు, మార్చి 29, ప్రభాతవార్త



మండలంలోని చింతవరం గ్రామంలో వున్న రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య పిల్లలకి ఉగాది యొక్క గొప్పతనాన్ని వివరించారు షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పిల్లల చేత తయారు చేయించి, తీపి, ఉప్పు, చేదు, పులుపు, వగరు, కారం అనేవి మానవజీవితంలో ఎలా ప్రభావితం చేస్తాయో వివరించారు. మరియు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రములో ప్రెసిడెంట్ గుమ్మడి వెంకటసుబ్బయ్య, కరెస్పాండెంట్ యల్లసిరి బాల చెన్నయ్య, విద్యార్థులు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## సిమెంటురోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ...

నాయుడుపేట మార్చి 29 ప్రభాతవార్త ;

నాయుడుపేట పట్టణంలోని వెంకటగిరి రోడ్డు నుండి మసీదు వరకు సిమెంటురోడ్డు నిర్మించుకు సూళ్ళూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ చేతులమీదుగా శనివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లడుతూ వెంకటగిరిరోడ్డు నుండి విశ్వభారతి స్కూల్‌వరకు రోడ్డుగుంటలుపడి అధ్వానంగా ఉండటంతో 15ఆర్థిక సంఘం నిధులు 30లక్షలతో సిమెంటురోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీకాలనిల్లో సిమెంటురోడ్లు నిర్మించే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం, మున్సిపాల్టి చేర్మేన్ కటకం దీపిక, వైస్‌చేర్మేన్ 786రఫి, మున్సిపాల్టి కమిషనర్ పజులుల్లా, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో తల్లిదండ్రులకు పాద పూజ కార్యక్రమం

గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త



శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం ఎన్ శ్రీకాంత్, గూడూరులోని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కోటా సునీల్ కుమార్, కెవి హాస్పిటల్స్ వైద్య బృందం డా. త్రివిక్రమ్, డా. కీర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీ చైతన్య గూడూరు పాఠశాల ప్రిన్సిపల్ కోటా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, విలువలు పెంపొందించే కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు పాదపూజ అనే కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో ముఖ్యంగా విద్యార్థులకు, తల్లిదండ్రుల, పెద్దల యొక్క ఆవశ్యకతను తెలియజేసి వారికి ఇవ్వాల్సినటువంటి ప్రాధాన్యతను, గౌరవాన్ని విద్యార్థులకు విశదీకరించారు. అనంతరం విద్యార్థులు తమ యొక్క తల్లిదండ్రులను, అవ్వ తాతలను శాలువతో సత్కరించి వారి యొక్క పాదాలను విద్యార్థులు స్వయంగా తమ యొక్క చేతులతో కడిగి శుద్ధి చేసి అనంతరం వారికి ప్రేమ పూర్వక బహుమతులు అందజేసి తమ యొక్క కృతజ్ఞతను, గౌరవాన్ని వెలువరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం శ్రీకాంత్, పాఠశాల డీన్లు శ్రీహరిబాబు, హరి బ్రహ్మ యాదవ్, గాంధీ, ప్రైమరీ ఇంచార్జి చందన, ప్రీ ప్రైమరి ఇంచార్జి కిరణ్మయి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓజిలిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

ఓజిలి, మార్చి 29, ప్రభాతవార్త



తెలుగుజాతి ఆత్మ గౌరవానికి ప్రతీక, తెలుగోడు ఆత్మాభిమానానికి, తెలుగింటి ఆడపడుచు ఆస్తి హక్కుకి, నిరుపేదకు గౌరవాన్ని ఇచ్చిన జనతా వస్త్రానికి, పేదోడి పట్టెడు అన్నంముద్దకి, బడుగు బలహీనర్గాల రాజ్యాంగ హక్కులకి, ప్రపంచ నలుదిశలా వ్యాపించిన తెలుగువారి నవ చైతన్యానికి, తెలుగుజాతి ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాల విప్లవానికి, మానవాళిని కాపాడుతున్న ఆధునిక వైద్యరంగ పురోగభివృద్ధికి, తెలుగువారి కష్టంలో అండగా, నిరంతరం తెలుగోడికి తోడుగా, ఎటువంటి విపత్తులను అయినా ఎదుర్కొని నిలిచే ధైర్యంగా నిలువెత్తు తెలుగుజాతి జెండాకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ మండల కేంద్రం ఓజిలి బస్టాండ్ సెంటర్ లో ఓజిలి టీడీపీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తూ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై నినదించారు. ముందుగా తెలుగుదేశం జెండా ఆవిష్కరణ చేసి అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం, జై జై చంద్రబాబు, నినాదాలు చేశారు. 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, స్వీట్లు పంచుకొని ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కంకణాల ప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, ధనుంజయ రెడ్డి, డాక్టర్ దారా అంకయ్య, దాసరి నిరంజన్, దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, ప్రకాష్ నాయుడు, రఫీ, ఖలీల్, కోటీ, సుబ్రమణ్యం రాజు, ఉదయ్, కమలాకర్, గురుమూర్తి, అల్లాబక్షు, సూరి రెడ్డి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సినీ ,రాజకీయ రంగాలకు వన్నెతెచ్చిన ఎన్టీ రామారావు

### - మండల పార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు

బాలాయపల్లి, మార్చి 29, ప్రభాతవార్త



సినిమా, రాజకీయ రంగాలకు దొంగత ఎన్టీ రామారావు వన్నె తెచ్చారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా మాజీ దివంగత సీఎం నందమూరి తారక రామారావు చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి రావి సత్యం నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ సీసీ నాయుడు, టిడిపి నేతలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి తెలిపిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. క్లస్టర్ ఇంచార్జి రావి సత్యం నాయుడు మాట్లాడుతూ పేదల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచి ఉన్నారని పేదల ఆకలి తీర్చేందుకు ఎన్టీఆర్ కేవలం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం పెట్టారని అన్నారు. కొందరు తరచుగా పార్టీలు మారుతున్నారని, వైసీపీ నుంచి టీడీపీకి రానివ్వకుండా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. సినీ, రాజకీయ రంగాలకు వన్నె తెచ్చిన మహా నాయకులని, మహోన్నత వ్యక్తి అని మాజీ ఏఎంసీ చైర్మన్ సీసీ నాయుడు కొనియాడారు. ఈ వేడుకల్లో టిడిపి నేతలు వెంకటాద్రి, మురళి, దాసరి ప్రభాకర్ నాయుడు, దాసరి రాజగోపాల్ నాయుడు, చిత్తూరు ఈశ్వరయ్య, బిల్లు సిసింద్రీ యాదవ్, ప్రసాద్ నాయుడు, పెంచలయ్య, మాధవయ్య నాయుడు, వెంకటేశ్వర్లు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు ఎన్టీ రామారావు

### ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, మార్చ్ 29, ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వంలోనే పేదలకు మేలు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకటగిరి పట్టణం ఎన్టీఆర్ కాలనీ వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఎమ్మెల్యే నాయకులు కలిసి ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారులకు వచ్చిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. పేదల కోసం కిలో రెండు రూపాయలకు బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పెన్షన్లు వంటి పథకాలను ఎన్టీఆర్ అమలు చేశారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం పేదలను విస్మరించినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీకి కోటి సభ్యత్వాలు ఉన్నాయని చెప్పారు. తనను మూడుసార్లు వెంకటగిరి ప్రజలకు గెలిపించాలని వారి రుణం తీర్చుకుంటారని నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానని వెంకటగిరిని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. కాగా మునిసిపాలిటీలో చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం వైసీపీలో విభేదాలని తెలిపారు. 25 మంది వైసిపి వారు మున్సిపాలిటీలో ఉండగా ముగ్గురు టిడిపిలో చేరారని 22 మంది వైసీపీ వారిని చెప్పారు. అవిశ్వాస తీర్మానం వైసిపి వారి అంతర్గత విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, నాయకులు చెంగారావు ,మల్లారం బాబు, రాజారావు, గాంధీ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఉందని ఎంపీటీసీ పదవి నుండి తొలగించాలని చూస్తున్నారు

### - మండల సమావేశంలోఎంపీటీసీ శ్రీదేవి మండిపాటు

వెంకటగిరి, మార్చ్ 29, ప్రభాతవార్త



మూడు మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కాలేదని తనను ఎంపీటీసీ పదవి నుండి తొలగించాలని అధికార పార్టీకి చెందిన వారు అని పారవోలు ఎంపిటిసి శ్రీదేవి మండిపడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం జరిగింది. సమావేశానికి పారవోలు ఎంపీటీసీ శ్రీదేవి హాజరు కాగా సమావేశం నుండి వెళ్లిపోవాలని ఎంపీడీవో కోటేశ్వరరావు చెప్పడంతో ఆమె మండిపడ్డారు. తనకు ఆరోగ్యం బాగాలేనందున సమావేశానికి రాలేదని ఆమె సమాధానం చెప్పారు. సీఈఓ ఎంపీటీసీకి ఇచ్చిన నోటిఫికేషన్ సమాధానం ఇచ్చిన అనంతరం ఆమెను మండల సర్వసభ్య సమావేశానికి రప్పించాలని సి ఓ చెప్పినట్లు ఎంపీడీవో ఆమెకు చెప్పారు. అయితే ఎంపీటీసీ శ్రీదేవి ఎంపీపీ తనుజ రెడ్డి, ఎంపీడీవో వద్దకు వచ్చి ఆందోళన చేస్తుండగా ఎస్సై సుబ్బారావు సిబ్బందితో ఆమెను బయటకు పంపారు. కొంతసేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గందరగోళం నెలకొంది. ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం పెట్టి దించేందుకు శ్రీదేవి ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపధ్యంలో ఆమెపై అనర్హత వేటు వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. మండల పరిషత్ సర్వసర సమావేశంలో కొల అంశాలను చర్చించారు. సభ్యులు చెప్పిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీపీ తనుజా రెడ్డి తెలిపారు. సమావేశంలో తాసిల్దార్ రాంబాబు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి నీటి గుంటలో పడి వ్యక్తి మృతి

చిల్లకూరు, మార్చి 29, ప్రభాతవార్త



మండల పరిధిలోని చింతవరం కొత్తపాలెం గ్రామానికి చెందిన బొనిగా కిష్టయ్య (59) వ్యక్తి శనివారం ఉదయం పొలాల్లో కూలి పనికి తిరిగి ట్రాక్టర్లు ఇంటికి వస్తుండగా కాలకృత్యాలు వెళ్లి అదుపుతప్పి నీటిగుంటలో మునిగిపోయాడు. ఎంతసేపటికి రాకపోవడంతో కూలీలు దిగిగుంట వద్దకు వెళ్లి చూడగా నీటిలో మునిగిపోయి ఉన్నాడు. ఈ విషయాన్ని చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు కి సమాచారం అందించడంతో సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీతారాముల వసంతోత్సవాలకు శ్రీసిటి ఎండీకి ఆహ్వానం

సూళ్లూరుపేట, మార్చి 29 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీసీతారాములవారి దేవస్థానంలో మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీరామనవమి వసంతోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన కమిటీ వారు శ్రీసిడీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిని శనివారం ఆహ్వానించారు. ఆయనతో పాటు అన్నదాత సుబ్రహ్మణ్యేశ్వరరావును కమిటీ వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు కారంచేటి మల్లికార్జునశర్మ, బైరి పార్ధసారధిరెడ్డి, పొన్నా కాటయ్య, బి.జగన్నాథరావు, బి.తరుణ్‌సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

## తడలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం

తడ, మార్చి 29 ప్రభాతవార్త



తడలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బజారు సెంటర్లో దివంగత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూజలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి మురళీరెడ్డి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ పార్టీ స్థాపించిన తర్వాత రాజకీయం అంటే పల్లెల్లో కూడా తెలిసిందన్నారు. ఆ తర్వాత చంద్రబాబునాయుడు పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా కేకును కోసి కార్యకర్తలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తడ, తడకండ్రిగ జంట పంచాయతీల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రవి, రమేష్, రామ్మూర్తి, మహిళా నాయకులు విజయమ్మ, శకుంతలమ్మ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలోనూ శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆయా గ్రామాల పార్టీ నాయకులు పార్టీ జెండా ఎగురవేసి ఉత్సాహంగా జరుపుకున్నారు.

## వేసవిలో మంచినీటి సమస్యను సమష్టిగా ఎదుర్కొందాం

తడ, మార్చి 29 ప్రభాతవార్త



వేసవిలో మంచినీటి ఎద్దడిని ఆయా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా ఎదుర్కొని పరిష్కరించాలని ఎంపిడిఓ ఎన్.విజయకుమార్ తెలిపారు. శనివారం ఆయన తడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంచినీటి ఎద్దడి ఉన్న గ్రామాల వివరాలను తెలుసుకున్నారు. సమీక్షలో సంబంధిత ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ పాల్గొని మంచినీటి ఎద్దడి లేకుండా చూసేందుకు కృషి చేస్తామని చెప్పారు. వ్యవసాయ శాఖ పనితీరును సంబంధిత అధికారి చేత తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల గురించి పలువురు సభ్యులు సంబంధిత వైద్యఆరోగ్య శాఖ వారిని ప్రశ్నించారు. గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటివి విరివిగా అందిస్తున్నామన్న అధికారులతో కొందరు ఏకీభవించలేదు. ఈ సమావేశంలో డిఎల్‌పిఒ సిహెచ్ రవీంద్రబాబు, ఎంపిపి కొళవి రఘు, జడ్పిటిసి ఇందుమతి, వైస్ ఎంపిపిలు వెంకటేష్, రమేష్, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శులు, విఆర్‌ఓలు పాల్గొన్నారు. పలు కీలకమైన శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ఎంపిడిఓ విజయకుమార్ స్పందించి ఆ అధికారుల వివరాలను జిల్లా అధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామని, సమస్యలపై చర్చించేటప్పుడు అన్ని శాఖల అధికారులు మండల సమావేశానికి హాజరు కావాల్సిందేనని పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన ఉండాలి

కోట, మార్చి 29 ప్రభాతవార్త



కోటలోని వెలుగు కార్యాలయంలో అగ్రికల్చర్-హార్టికల్చర్ ఎన్‌జిఇఎస్ కన్వర్జేషన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నిరంజన్‌కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఎస్‌హెచ్‌జి, ఎఫ్‌పిజిలు ఏ విధంగా ఆర్థిక సహాయం చేస్తాయో వివరించారు. అనంతరం ఎపిఎం అనిల మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటనతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అన్నదాతలకు అండగా నిలబడుతున్నారని పేర్కొన్నారు. అన్నదాతలకు సూక్ష్మ పోషకాలు కొనుగోలు భారం తప్పిందన్నారు. ప్రభుత్వమే భూసార పరీక్ష కేంద్రాల్లో విశ్లేషణ ప్రక్రియ పూర్తి చేసి ఫలితాల పత్రాలు అందజేస్తుందని తెలిపారు. ఏ రైతు పొలంలో ఏ రకం పోషకం ఎంత మేరకు లభ్యత ఉంది, ఏ రకం లోపం వెలుగులోకి వచ్చింది, నివారణకు ఏ పంట ఏ రకాలను ఎంత మోతాదులో వేయాల్సిన సమాచారం కార్డు రూపంలో అందజేస్తారని తెలిపారు.

## రెవెన్యూ సిబ్బంది పనితీరుపై ఎంపీపీ అసహనం

### గూడూరు భాస్కర్ రెడ్డి

బాలాయపల్లి, మార్చి 29, ప్రభాతవార్త



రెవెన్యూ కార్యాలయంలో చిన్నపాటి పండ్లు కూడా ప్రజలకు జరగడం లేదని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి తెలిపారు. స్త్రీ శక్తి కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. పలు శాఖల అధికారులతో శాఖలవారిగా జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. మేల్చూరు, అక్క సముద్రం గ్రామాల్లో నీటి సమస్య ఉందని ఎంపీటీసీ చంద్రమోళి, మరి కొంత మంది సభ దృష్టికి తీసుకువచ్చారు. వేసవి కాలంలో ఎక్కడా తగు నీటి సమస్య లేకుండా చూడాలని ఎంపిపి అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి ఒక్క అధికారి కూడా సభకు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పొజిషన్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేని రెవిన్యూ వ్యవస్థ ఎందుకని విమర్శించారు. సిగ్గుచేటని, రెవిన్యూ దుస్థితి పై కలెక్టర్, సబ్ కలెక్టర్ జోక్యం చేసుకొని హౌసింగ్ నిర్మాణాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జయంపు చెరువుకు తెలుగు గంగ నీరు ఇప్పించాలని తెలుగు గంగ అధికారులను కోరారు. ఈ చెరువు 2000 ఎకరాలకు సాగునీరు, మూగజీవాలకు త్రాగునీరు ఎంపీపీ అందిస్తుదన్నారు. ఫారెస్ట్ నర్సరీలలో 60 వేల మొక్కలు పెంచుకున్నట్లు ఫారెస్ట్ అధికారిని సుభాషిని తెలిపారు. వర్షాకాలంలో ఈ మొక్కలను నాటుతామన్నారు. అవసరమైన రైతులు వచ్చి ఉచితంగా మొక్కలు తీసుకోవచ్చునన్నారు. ఎర్రచందనం మొక్కలు కూడా పెంచుతున్నట్టు తెలిపారు. సిడిపిఒ షంషాద్ బేగం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో సేంద్రియ పద్ధతుల్లో ఆకుకూరలు కూరగాయలు పండ్లు పండించి చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు సభ దృష్టికి పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తీసుకుని వచ్చారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో డీజె వినీల్ కుమార్, ఏపివో జ్యోతి, ఏవో శిరీష, మండల పార్టీ ఉపాధ్యక్షులు బట్టేపాటి మురళీమోహన్ రెడ్డి, సర్పంచులు, బి.వెంకటసుబ్బయ్య, డాక్టర్ అంజలి, మల్లెమాల గోపి కృష్ణారెడ్డి, గాయత్రి, ఎంపీటీసీలు ముంగర సుజాత, చెముడుగుంట చంద్రమోళి, సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఆర్జేసీలో ఇంటర్, డిగ్రీ ప్రవేశాలకు ఏప్రిల్ ఆరో తేదీ వరకు దరఖాస్తుల తేదీ పొడుగింపు

వెంకటగిరి, మార్చి 27, ప్రభాతవార్త

ఏపీ ఆర్జేసీ ఇంటర్, డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు ఏప్రిల్ నెల ఆరో తేదీ వరకు ప్రభుత్వంపొడిగించినట్లు ప్రిన్సిపాల్ శారద భాయ్ చౌదరి తెలిపారు. వెంకటగిరిలోని ఏపీఆర్జేసీ కళాశాలలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనెల 31వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవలసి ఉండగా ఏప్రిల్ నెల ఆరో తేదీ వరకు పొడిగించారని వివరించారు. ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ నెల 25వ తేదీన జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాల్లో నిర్వహిస్తారని చెప్పారు. ఏపీ ఆర్ ఎస్ పాఠశాలల్లో ఐదో తరగతిలో అన్ని సీట్లు, 6,7,8 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ప్రవేశం కొరకు ఏప్రిల్ నెల ఆరో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఏపీఆర్జేసీ పాఠశాలలు, కళాశాలలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పూర్తి వివరాలు కోసం 8712625075 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని కోరారు.




# జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరు భేష్

తిరుపతి కలెక్టరేట్, మార్చి 29 ప్రభాతవార్త ః
జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగా అమలు జరుగుతోందని కూలీలకు ఉపాధి కల్పన, పని ప్రదేశాల్లో వసతుల కల్పన, గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన సుస్థిరత అమలు బాగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌నందు జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25లో అమలుతో సాధించిన ప్రగతిపై, 2025-26 సంవత్సరం ప్రణాళికలపై కలెక్టరేట్ వీసీ హాల్‌లో జిల్లా కలెక్టర్, డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్‌లతో కలిసి మీడియా ప్రతినిధులతో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగా అమలు జరుగుతోందని, కూలీలకు ఉపాధి కల్పన ద్వారా సుస్థిర ఆస్తుల కల్పన బాగున్నాయని అన్నారు. సీఎం, డెప్యూటీ సీఎం మార్గదర్శనంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గ్రామాలలో ఉపాధి హామీ పనులు, మౌళిక సదుపాయాల కల్పన ద్వారా సుస్థిర ఆస్తుల ఏర్పాటు ఒక గొప్ప వరం అని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో 1.72 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి తద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ మౌళిక సదుపాయాలను కల్పించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యతలతో రాబోవు మూడు మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 1.72లక్షల కుటుంబాలకు పని కల్పించి 300 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయం, లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని సూచించారు.







## పాడి, ఫౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు: కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:
చిత్తూరు జిల్లా పాల ఉత్పత్తిలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో వుందని, ఈ రంగంను మరింత అభివృద్ధి చేయడానికి పశుసంవర్ధకశాఖ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశభవనంలో శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ పశుసంవర్ధకశాఖ అధికారులు, నేషనల్ ఎగ్ కో-అర్డినేషన్ కమిటీ(ఎన్ఇసిసి) సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రైతాంగం వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమపై ఎక్కువ మంది రైతులు ఆధారపడ్డారన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడంలో భాగంగా పశువుల పెంపకంను ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని పశుసంవర్ధకశాఖ అధికారులను ఆదేశించారు. దీనికోసం క్షేత్ర స్థాయిలో పశుసంవర్ధకశాఖ అధికారుల ద్వారా విధులు నిర్వర్తించే అసిస్టెంట్ డైరెక్టర్లు, వెటర్నటీ డాక్టర్లు వారి విధులతో పాటు పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలన్నారు. పాడి రైతులకు అవసరమైన రుణాల మంజూరుకు బ్యాంకర్లతో మాట్లాడి మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుణాల మంజూరు విషయంలో బ్యాంకర్లతో ఎదైనా సమస్యలు వస్తే వాటిని తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇలాంటి సమస్యలను బ్యాకర్ల సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. పాడి పరిశ్రమల మరింత అభివృద్ధి చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో ఖరీఫ్, రబీ సీజన్‌లో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే రైతులకు ఇది ప్రత్యామ్నాయంగా వుంటుందన్నారు. అలాగే ఫౌల్ట్రీ రంగంను అభివృద్ధి చేసి తద్వారా ఉపాధి అవకాశాలు పెంపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పశుసంవర్ధకశాఖ జెడి డాక్టర్ ఆరీఫ్, ఎన్ఇసిసి చిత్తూరు ఛైర్మన్ రమేష్‌బాబు, బాలాజీ హేచరీస్ డైరెక్టర్ పునీత్, రామకృష్ణ, రాజమోహన్, సూర్యనారాయణ, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.









## రంజాన్ సెలవు రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

### జిల్లా రిజిస్ట్రార్ జి. శ్రీరామ్ కుమార్

తిరుపతి కలెక్టరేట్, మార్చి 29 ప్రభాతవార్త ః
ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం, సోమవారం రెండు రంజాన్ సెలవు రోజుల్లో రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ సంబంధించిన పని దినములుగా ప్రకటించినట్లు తిరుపతి జిల్లా రిజిస్ట్రార్ జి. శ్రీరామ్ కుమార్ తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు తిరుపతి జిల్లాలోని 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తెరువబడి పూర్తి స్థాయిలో రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి మార్చి 30, 31వ తేదీల్లో ఎటువంటి అదనపు రుసుము చెల్లించకుండా తమ డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని తెలిపారు. అలాగే ఏప్రిల్ 2, 2025 నుంచి తిరుపతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ నిమిత్తం స్లాట్ బుకింగ్ తప్పని సరి చేయబడిందని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ప్రజలు ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సందేహాల కోసం జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1ను సెల్ నెం. 7093921664ను సంప్రదించవచ్చునన్నారు.

## రంజాన్ పండుగ రోజు ప్రభుత్వ సెలవు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి కలెక్టరేట్, మార్చి 29 ప్రభాతవార్త ః
ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో, రెవెన్యూ డివిజన్ మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఈనెల 31వ తేదిన సోమవారం రంజాన్ పండుగ ప్రభుత్వ సెలవు కారణంగా రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా కేంద్రానికి, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాలకు ఈ సోమవారం అర్జీలతో రావదని కలెక్టర్ పేర్కొన్నారు.



**తిరుపతి జిల్లా ఆడిట్ అధికారిగా (డీపిఓ) శనివారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ని పుష్పగుచ్ఛాలతో మర్యాద పూర్వకంగా కలిసిన చరణ్ రుద్రరాజు**

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త
గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో" పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బాలాజీ నగర్‌లోని ప్రగతి ఆఫీస్ నందు రంజన్ తోఫాలో భాగంగా నిరుపేద ముస్లిం కుటుంబాలు కూడా రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్న విధంగానే ఐదవ సంవత్సరం కూడా ఫిరోజ్ చికెన్ సెంటర్ అధినేత ఫిరోజ్ సహకారంతో 70 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు 70 కోళ్ళు, మార్కెట్ సెల్వి( టమాటా హోల్ సేల్) సహకారంతో బిర్యానీ చేసుకోవడానికి అవసరమైన టమాటాలు, 2 గోంగూర కట్టలు, మసాలా దినుసులను చిరుకాలంలోని చిరకాలం చిరస్థాయిగా ప్రజల మనసుల్లో తన ప్రజా సేవలతో ప్రత్యేక ముద్ర వేసుకున్న మన ప్రియతమ గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ తోఫాలో భాగంగా నిరుపేద ముస్లిం సోదరులకు ప్రగతి సేవా సమస్త అందిస్తున్న సహాయాన్ని అభినందించారు ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ మూడవ తోఫాలో భాగంగా నిరుపేద ముస్లిం సోదరులకు కోడులు మసాలా దినుసులు గోంగూర పంపిణీ చేయడం జరిగిందని అందరూ పండగ బాగా జరుపుకోవాలని అల్లా ఆశీస్సులతో వచ్చేడాది వంద మందికి తోఫా అందించేలా సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి, ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




































# అట్టహాసంగా టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలు



తిరుపతి,మార్చి 29ప్రభాతవార్త: తెలుగుప్రజల ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం అట్టహాసంగా తిరుపతిలో జరిగాయి. స్థానిక టౌన్‌క్లబ్‌కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నేతలు అభిషేకం చేసి, పూలమాలలతో అలంకరించారు. అనంతరం టిడిపి ఆవిర్భావం ఆవశ్యకత, తక్కువరోజుల్లోనే ఎన్టీఆర్ అధికారంలోకి రావడం, నేడు తెలుగుప్రజలకు టిడిపి చంద్రబాబునాయుడు సేవలు వివరించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, రాష్ట్రపార్టీ కార్యదర్శులు సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్, జెబి శ్రీనివాస్, కుమారమ్మ, బుల్లెట్‌రమణ, దంపూరిభాస్కర్‌యాదవ్, రాష్ట్రపార్టీ మీడియా కో ఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ,నగర అధ్యక్షుడు వట్టికుంట చిన్నబాబు, పులుగోరు మురళి, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, తెలుగుయువత కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఊట్లసురేంద్రనాయుడు, సదాశివం, గాలి పవన్‌చౌదరి, హేమంత్‌రాయల్, తులసీదాస్, విజయలక్ష్మి, అంబూరు సింధుజ, బిజి కృష్ణయాదవ్, ఆనంద్‌యాదవ్, మన్నెంశ్రీనివాసులు, శ్రీనివాస్, పాతకం వెంకటేశ, కరాటే చంద్ర, జగన్నాథం, ఎస్వీఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



గూడూరు, మార్చి 29 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ 43వ వారికోత్సవం సందర్బంగా క్యాంప్ కార్యాలయం నందు నాయకులు కార్యకర్తలతో కలసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం కేకు కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పార్టీ పెట్టినప్పటి నుండి ప్రతి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని ముఖ్యంగా మహిళలకు అన్నిట్లో సమాన హక్కులు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి ఎవరు ఉన్నారంటే ఎన్టీరామారావుని అదే బాటలో ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సేలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, అబ్దుల్ రహీం గుండాలు లీలావతి మట్టం శ్రావణి, గుండాల శ్రీదేవి, గుండాల భారతి, వాటం భేటీ శివకుమార్, అన్నం మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ వెస్ట్ జెనరేటర్ చేసేలా చూడాలి : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, మార్చి 29 ప్రభాతవార్త : నగరంలో ఎక్కువ చెత్త ఉత్పత్తి చేసే అపార్ట్మెంట్స్, వాణిజ్య సముదాయాల వారు సొంతంగా చెత్త నిర్వహణ చేసుకునేలా అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఎవరైతే 100 కేజీల కంటే ఎక్కువ చెత్తని ఉత్పత్తి చేస్తున్నారో వారంతా తడిచెత్తను వాళ్ళ పరిధిలోనే కంపోస్ట్ ఎరువుగా మార్చుకునేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా అపార్ట్మెంట్లు, హోటల్స్, వాణిజ్య సముదాయాల వారు అన్నారు. ఉపాధ్యాయ నగర్‌లోని అపార్ట్మెంట్ల వద్ద చెత్త నిర్వహణ చాలా చేశారని ఆవిధంగా నగరంలో బల్క్ వెస్ట్ జెనరేటర్ చేసేలా చూడాలని అన్నారు. అలాగే హోమ్ కంపోస్టు తయారు చేసేలా చూడాలని అన్నారు. ఇలా చేయడం వలన చెత్త సేకరణ, నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు. ఆ దిశగా అధికారులుఅన్ని వార్డుల్లో చేయాలని అధికారులను ఆదేశించారు. వినాయక సాగర్ లో స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. బైరాగిపట్టెడ లోని రామానాయుడు స్కూల్‌లో చెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేయటాన్ని పరిశీలించారు. స్కూల్ గోడలకు పెయింటింగ్ చేయించాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి, హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, మహేష్, ఏసిపిలు బాలాజీ, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీని స్థాపించారు : ఎమ్మెల్యే



నాయుడుపేట,మార్చి 29 ప్రభాతవార్త : సమాజంలో తెలుగువారి ఆత్మగౌరవం కాపాడేందుకే అప్పట్లో ఎన్‌టిఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించడం జరిగిందని సూళ్ళూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు. నాయుడుపేట తెదేపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా పార్టీజెండాను ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లడుతూ మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.అందులో బాగంగా ప్రతిపేదవాడు కడుపునిండ అన్నంతినాలన్న ఉద్దేశంతో రెండురూపాయలకే కేజి బియ్యం ప్రవేశపెట్టిన ఘనత అప్పట్లో ఆయనకే దక్కిందన్నారు. ఆయన ఆశయాలను పాటిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకువెళ్లన్నారని తెలిపారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం, పట్టణ అధ్యక్షుడు 786రఫి,తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. నాయుడుపేట మండలంలోని పలుగ్రామాల్లో తెదేపా నాయకులు తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మేనకూరు, అన్నమేడు, మర్లపల్లి, గొట్టిప్రోలు, పండ్లూరు, పుదూరు తదితర గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ నాయకులు పార్టీజెండాను అవిష్కరించారు. వారు మాట్లడుతూ పేదప్రజల అబివృద్ది తెలుగుదేశం పార్టీతోనే సాద్యమౌ తుందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కాపాడేందుకే ఎన్‌టిఆర్ పార్టీని స్థాపించారని తెలియజేశారు. మాజీ జడ్పిటిసి పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్, చిట్టేటి చెంచ్చయ్య, పల్లమాల రామిరెడ్డి,ఎస్ చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్‌కు పటిష్ట భద్రత : కలెక్టర్ ఆదేశం

చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త: ఇవిఎంలు భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత వుండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ కలెక్టరేట్ ఆవరణలో వున్న ఇవిఎంల గోడౌన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌లో భద్రపరచిన ఇవిఎం యంత్రాలు, బియులు, సియులు, వివి ప్యాట్‌లతో పాటు అక్కడి భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ సుమిత్‌కుమార్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదికారి మోహన్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు అట్లూరి శ్రీనివాసులు(బిజెపి), వెంకిటీల సురేంద్రకుమార్ (తెలుగుదేశం), దేవినేని యశ్వంత్(జనసేన), ఎన్.ఉదయ్‌కుమార్(వైఎస్‌ఆర్ కాంగ్రెస్), పరదేశి(కాంగ్రెస్), ఎలక్షన్ సూపరిటెండెంట్ వాసుదేవన్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది మనోజ్‌కుమార్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో అమర ఆసుపత్రి : బొజ్జల సుధీర్



రేణిగుంట మార్చి 29 ప్రభాతవార్త : అమర ఆసుపత్రి అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి అమర ఆసుపత్రి నందు శనివారం అత్యాధునిక రక్తనిధి కేంద్ర ప్రయోగశాల, స్టెమ్ సెల్, మాలుక్యులేటర్ పరిశోధన కేంద్రాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, అమర ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, టిటిడి బోర్డుమెంబర్ భానుప్రకాష్‌రెడ్డి కేంద్రంలోని పరికరాలను ప్రత్యేకతలను పరిశీలించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అమర ఆసుపత్రి నందు అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తున్నారు అన్నారు. ఎన్నో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు అమర ఆసుపత్రిలో జరగడం హర్షణీయమన్నారు. ఎన్నో క్లిష్టమైన రోగాలకు అమర ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారన్నారు. ఎంతోమందికి ఆసుపత్రి వైద్యులు ప్రాణదానం చేశారన్నారు. అమర ఆసుపత్రిలో అమర యాజమాన్యం రక్త నిధి, సెంట్రల్ లేబరేటరీ, సిస్టం సెల్, మాలిక్యులర్ రీసెర్ సెంటర్ ను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంచడం అభినందనీయమని తెలిపారు. సమావేశంలో రేణిగుంట తహసిల్దార్ సురేష్ బాబు, రేణిగుంట ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, కరకంబాడి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు, శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవస్థానం చైర్మన్ పాడి రాజేంద్ర, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ వరుణ్, అమర ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాకాడులో 43 వ టిడిపి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



వాకాడు, మార్చి 29 ప్రభాతవార్త: వాకాడు మండల కేంద్రమైన అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల టిడిపి కమిటీ ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండల టిడిపి కమిటీ కన్వీనర్ మధురెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 43 సంవత్సరాలు పూర్తయిందని, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పార్టీ పెట్టి దేశంలోనే ఆంధ్ర రాష్ట్రంను గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం సోదరుల వికాసమే ధ్యేయం : ఎమ్మెల్యే పాశిం



కోట,మార్చి 29 ప్రభాతవార్త: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటిస్తూ దేశ క్షేమం కోసం ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేయడం ఆనందమని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునిల్ కుమార్ అన్నారు. శనివారం రాత్రి కోటలో ఎస్‌కేబిలో జరిగిన రంజాన్ తోఫాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం ముస్లిం,మైనారిటి సొదరులు రాయితీ రుణాలను అందిస్తోందన్నారు. గ్రీన్ పౌండేషన్ ద్వారా జీలీల్ ఆహ్మద్ చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా మైనారిటి అధ్యక్షులు షక్. జీలీల్ ఆహ్మద్, పలగాటి భాస్కర్‌రెడ్డి, నెల్లూరు మోహన్‌రెడ్డి, వెంకనపాళెం సర్పంచ్ కె.మధుయాదవ్, తూపిలి రాధకృష్ణారెడ్డి, ఎంపిటిసీలు, షంషద్దీన్, డి.సురేష్. జీతేంద్రరెడ్డి, సహసీని, పోలమ్మ,పోలయ్య, బిసి సెల్ నాయకులు చాపల శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.
































